కస్తూర్బా గాంధీ పాఠశాల గేస్ట్ ఫ్యాకల్టీని కొనసాగించాలి

డీఈఓ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్ నాయకుల ఆందోళన..అరెస్ట్

విశాలాంధ్ర-కడప రూరల్ : కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఉన్నపలంగా తొలగించడం సరికాదని గురువారం బాధితులతో కలిసి డీఈఓ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం వద్ద ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.వలరాజు,నగర కార్యదర్శి శివ, నాయకులు అరుణ్‌లు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డీఈఓ కార్యాలయం భవనం యందు ఆందోళన చేపట్టారు. మాకు న్యాయం చేయాలని, మమ్మల్ని అందరినీ కొనసాగించాలని, గత ఏడు, ఎనిమిది సంవత్సరాలుగా పనిచేస్తున్న మమ్మల్ని ఉన్న పలంగా తీసివేస్తే ఎక్కడికి పోయి ఎట్లా బతకాలని కౌన్సిలింగ్ కేంద్రం వద్ద బైఠాయించి నినాదాలతో 2 గంటల కౌన్సిలింగ్ ను నిలిపివేయడంతో వేయడంతో డీఈఓ రాఘవరెడ్డి పలుదపాలుగా చర్చలు జరిపిన ఫలితం లేకపోవడంతో చివరకు చిన్నచౌకు పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వడంతో చిన్నచౌకు పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేయడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కస్తూరిబా పాఠశాలలో 2022- 2023 సంవత్సరానికి గాను నోటిఫికేషన్ ద్వారా నియమితులైన తమను ప్రభుత్వం తొలగించరాదని వారి డిమాండ్ చేశారు. పది సంవత్సరాల పైబడి కొనసాగుతున్న వారిని తీసేసి మళ్లీ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయడం ఏ నిబంధనలో విద్యాశాఖ అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ ముందు కొనసాగుతున్న గెస్ట్ ఫ్యాకల్టీ ప్రయారిటీ కల్పిస్తామని చెప్పి కౌన్సిలింగ్ రోజు మెరిట్ లిస్టులో పాత వారి పేర్లు లేకపోవడంతో మోసగించారని అందరికీ మెరిట్ ప్రాతిపదికన అనడంతో సుమారు 300 మందికి అన్యాయం గురవుతారని ఇది దుర్మార్గమైనటువంటి ఆలోచనని తక్షణం నోటిఫికేషన్ రద్దు చేయాలని పట్టుబట్టారు.

సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల గడ్డపై కాంగ్రెస్ జెండా

విశాలాంధ్ర-వేంపల్లె: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, ఈ క్రమంలో పులివెందుల గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి, పులివెందుల అసెంబ్లీ ఇన్చార్జి వేలూరు శ్రీనివాస్ రెడ్డిలు ధీమా వ్యక్తంచేశారు. పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో ఆది నుంచి పార్టీకి కంచుకోటన్నారు.1955లో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిందని, అప్పటి నుంచి 2019 వరకు మొత్తం 16 సార్లు ఎన్నికలు (రెండుసార్లు ఉప ఎన్నికలు) నిర్వహించారన్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ 12సార్లు విజయం సాధించిందన్నారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎక్కువ శాతం అభివృద్ధి జరిగిందన్నారు. జేఎన్టీయూ కళాశాల, భూగర్భ డ్రైనేజీ,రింగ్ రోడ్డు,అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లు, శిల్పారామం, పులివెందుల -కడప ప్రధాన రహదారిలో నాలుగు లైన్ల రహదారి, పైడిపాలెం రిజర్వాయర్ ప్రాజెక్టు, లింగాల కెనాల్, పిబిసి ఆధునికీకరణ, చిత్రావతి సామర్థ్యం పెంపు, గండికోట ఎత్తిపోతల, అంతర్జాతీయ పశు పరిశోధన కేంద్రం (ఏపీకార్ల్), ట్రిబుల్ ఐటీ, ఇందిరమ్మ ఇల్లు ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనలోనే జరిగాయన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు, ఇందులో ఆరు లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా, ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం, సంజీవని వంటి ప్రత్యేక హెూదా అమలు, రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల?ఒండ్ తరహాలో అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు మరిన్ని యువజన సమస్యల పరిష్కారం లభించేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎలాంటి షరతులు లేకుండా 1వందశాతం రాయితీపై డ్రిప్ ఇరిగేషన్ అమలు చేస్తామన్నారు. మీడియా సమావేశంలో పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు తిరుపాల్ రెడ్డి, శ్రీకాంత్, మహేంద్ర, నరసింహారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ చొరవతో బాలికల హైస్కూల్లో పిచ్చి మొక్కలు ఏరివేతలి

విశాలాంధ్ర -పీలేరు: స్థానిక పట్టణంలోని బాలికల హైస్కూల్ నందు మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డి వారి ప్రతాప్ కుమార్ రెడ్డి చొరవతో పిచ్చి మొక్కలు ఏరువేత చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బాలికల జడ్పీ హైస్కూల్ నందు గత రెండు మాసాలుగా సెలవులు ఉన్న కారణంగా అదేవిధంగా ప్రస్తుతం వర్షాభావ ప్రభావంతో గ్రౌండ్ వెనుక పక్క భవనాల వెనుక పక్క ఉన్నటువంటి ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు ఏర్పడి దోమలు క్రిమి కీటకాలు, విషపు పురుగులు సంచరిస్తున్నాయని ప్రధానోపాధ్యాయురాలు సూచన మేరకు పరిశుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. పరిసరాలు పరి శుభ్రంగా ఉంటేనే క్రమశిక్షణతో కూడిన విద్య లభ్యమవుతుందని ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అంజమ్మ, మరియు ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సర్పంచ్కు కృతజ్ఞతలు తెలిపారు.

గుర్రంకొండ వద్ద రోడ్డు ప్రమాదం

రాజంపేటకు చెందిన నలుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: గుర్రంకొండ మండలంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన కు సంబంధించి బాధితులు, పోలీసుల కథనం ఇలా ఉంది. అన్నమయ్య జిల్లా రాజంపేట కు చెందిన అబ్దుల్ రెహమాన్ 34, అతని భార్య ఆసు 34, బావ మహమ్మద్ సాదిక్ అలీ 50, బావమరిది మంచూర్ 25 లు కారులో సొంత పనిమీద పుంగనూరు కి బుధవారం రాత్రి వచ్చారు. పుంగునూరులో పని ముగించుకుని గురువారం ఉదయం తిరిగి స్వగ్రామానికి బయలుదేరి వెళుతుండగా, మార్గమధ్యంలోని గుర్రంకొండ మండలం, చెర్లోపల్లి - దద్దాలోళ్లపల్లివద్ద బొలెరో కారును ఢీకొని నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన బాధ్యతలను 108 వాహనాల్లో హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం నలుగురిని మెరుగైన వైద్యం కోసం వెంటనే బెంగళూరుకి తరలించారు. ఘటనపై గుర్రంకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - రామాపురం: పంటలో కాయల కోత తర్వాత ఆచరింవలసిన సస్యరక్షణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మామిడి లో కాయలు కోసినప్పటి నుండి తగు జాగ్రత్తలను పాటించినట్లైతే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు పొందవచ్చని సూచించారు. కాయలు కోసిన తర్వాత 15-20 రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చిన తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచంచారు. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్య రష్మి, గాలి లోపలికి ప్రసరించేల తలపైన కొమ్మలను, తూర్పు పడమర దిక్కులలో ఉన్న కొమ్మలను, ఎండుపుల్ల , చీడపీడలు ఆశించిన కొమ్మలు , తొడిమ కొమ్మలను, ఎండి పోయిన పూత కాడలను కత్తిరించి తొలగించాలని సూచించారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి మరియు చెట్లు పూర్తిగా తడిచేల 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దున్నాలి. దున్నకాలు చేపట్టడం ద్వారా వర్షపు నీరు భూమిలో ఇంకి తేమ శాతం పెంచడం జరుగుతుంది మరియు కలుపుని నివారించుకోవచ్చన్నారు. 10 సంవత్సారాలు పైబడిన చెట్లకు వర్షాధారం తోటల్లో ప్రతి చెట్టుకు 2 కిలోల యూరియా , 5 కిలోల సూపర్ ఫాస్ఫేట్ మరియు 1.5 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలి. నీటి వసతి కల్గిన తోటల్లో 1 కిలో యూరియా , 5 కిలోల సూపర్ ఫాస్ఫేట్ మరియు 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ చొప్పున వేయాలి. పిందెలు గోలీ సైజులో ఉన్నప్పుడు మిగతా 1 కిలో యూరియా 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలని సూచించారు. ఎరువులను చెట్లకు 4-5 అడుగుల దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో కలిపి నీరు పారించాలి. జులై లో పచ్చిరొట్టె పైర్లయిన జనుము, జిలుగా, పెసర, అలసంద, ఉలవలు, పిల్లిపెసర లాంటి పంటలు వేసి పూత దశలో కలియదున్నలని సూచించారు. జింక్, బోరాన్ ధాతువుల లోపాలను నివారించడానికి 5 గ్రాముల జింక్ సల్ఫేట్, 2 గ్రాముల బోరాన్ లీటరు నీటికి లేదా ఫార్ములా-4 పొడిని లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలని వివరించారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని పాటించలన్నారు. ఈ కార్యక్రమం నందు రైతు భరోసా కేంద్ర సిబ్బంది అఫ్సర్ అలీ ఖాన్, వెంకటరమణ మరియు రైతులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ టీచర్ల రిటైర్మెంట్ జాప్య కాలాన్ని రెగ్యులర్ చేయండి: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎయిడెడ్ పాఠశాలల యందు పనిచేస్తూ పదవీవిరమణ వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచడంలో జాప్యం జరిగిన కాలానికి అర్హతగల శెలవులు మంజూరు చేయాలని ఎస్టీయు జిల్లాశాఖ పక్షాన డిఇవో వై.రాఘవ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రకార్యవర్గ సభ్యులు వై.సుబ్రమణ్యంరాజు, జి.ఆదినారాయణరెడ్డిలు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీవిరమణ వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచే సంధర్బంలో ఎయిడెడ్ విద్యాసంస్థలయందు పనిచేసే బోధన మరియు బోధనేతర సిబ్బంది పదవీవిరమణ వయస్సును ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా 62 సంవత్సరాలకు పెంచడంలో 2022 జనవరి 1 నుండి 2022 నవంబర్ 29 వరకు జాప్యం జరిగిన కాలానికి అర్హత కలిగిన శెలవులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జి.వో నెంబరు 52 ద్వారా ఉత్తర్వులు వెలువరించడం జరిగిందని తెలిపారు.ఈ ఉత్తర్వుల కనుగుణంగా జిల్లావిద్యాశాఖాధికారి ప్రొసీడింగ్స్ జారీ చేయవలసి ఉన్నందున వీలైనంత త్వరగా ఉత్తర్వులు వెలువరించవలసినదిగా ఎస్టీయు జిల్లాశాఖ పక్షాన డిఇవోను కోరామన్నారు.ఎస్టీయు ప్రాతినిథ్యంపై స్పందించిన డిఇవోగారు సదరు కాలానికి అర్హతగల శెలవులు మంజూరు చేసేలా ఆదేశాలు డిడివోలకు పంపాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పి.రమణారెడ్డి, జి.చెన్నకేశవరెడ్డి,సునీల్ కుమార్,బి.సుబ్బారెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే 11వ డివిజన్ అభివృద్ధి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష మేయర్ సురేష్‌బాబు సహాయ సహకారాలతో 11వ డివిజన్ అభివృద్ధి పథంలో తీసుకెళ్లామని డివిజన్ కార్పొరేటర్ కె శ్రీ లలిత డివిజన్ ఇంచార్జ్ కె విజయభాస్కర్ వర్మాలు తెలిపారు. గురువారం వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ మృత్యుంజయ కుంటలో చాలా సంవత్సరాల నుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండేవారని మృత్యుంజయ కుంట సమస్యలను ఉప ముఖ్యమంత్రి మేయర్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారం కొరకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా మృత్యుంజయ కుంటలో రోడ్లు కొత్త రోడ్లు వేయడం వలన స్తంభాల హైట్ తగ్గి పాతయిపోయాయని విద్యుత్ వైర్లు కిందకి జారి ఉండేవని ప్రజలకు అసౌకర్యంగా ఉండడం వల్ల సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి పాత విద్యుత్ స్తంభాల స్థలంలో 100 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశానని తెలిపారు. వై జంక్షన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రమాదాలు తరచూ జరుగుతూ ఉండేవని రోడ్డు వెడల్పు లేకపోవడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నారు.ఉప ముఖ్యమంత్రి మేయర్ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ వారి చొరవతో వై జంక్షన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రోడ్డు వెడల్పు చేయడమే కాకుండా వై జంక్షన్ నుండి అంబేద్కర్ సర్కిల్ ను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం సంతోష్ దగ్గర విషయం అన్నారు. వాసవి నగర్ మెయిన్ రోడ్డు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేశామన్నారు. ఫుడ్ నేషన్ సందులో 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు కాలువ పనులు చేశామన్నారు. అంబేద్కర్ భవన్ వెనుక వైపున మూడు ప్రధాన రహదారులు ఉన్నాయని అందుకు కాను 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు డ్రైన్ పనులు చేశామన్నారు. మృత్యుంజయ కుంట శివాలయం వద్ద నుండి 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు కుంటలో గంగమ్మ గుడి నుండి మజీద్ వెళ్లే రోడ్డు వరకు 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు కాలువ పనులు చేసామన్నారు. మోహన్ హాస్పిటల్ పక్క సందులో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు చేశామన్నారు. నల్లరాతి మిద్దె సందులో 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. 11వ డివిజన్లో గత ప్రభుత్వంలో 373 పెన్షన్లు ఉండేవని మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా 160 పెన్షన్లు అందించామన్నారు మొత్తానికి 533 పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు మా డివిజన్లో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రతి ఒక్కరికి ఇల్లు లో భాగంగా 373 మందికి ఇంటి స్థలాలు అందించి నిర్మిస్తున్నామని తెలిపారు. మృత్యుంజయ కుంటలో అక్కడక్కడ ఖాళీ స్థలాలను గుర్తించామని గుర్తించిన స్థలాలను ఉప ముఖ్యమంత్రి మేయర్ల దృష్టికి తీసుకెళ్లామని ఖాళీ స్థలాలలో ప్రభుత్వానికి అవసరమయ్యే అంగన్వాడి సెంటర్లు మహిళలకు కమ్యూనిటీ హాల్స్ పార్కులు ఏర్పాటు చేస్తే డివిజన్ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పార్టీ పెద్దలకు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల మండలాలు పొందుతానని తెలిపారు.

వైఎస్సార్ పశువు భీమా పథకాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: పలుగురాళ్ల పంచాయతీలో వైఎస్సార్ పశుభీమా పథకం గురించి పాడి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలు ఇచ్చే నాటు పశువుకు రూ.15వేలు గాను రూ.200ఆర్ఎస్, ప్రీమియం మరియు ఫార్మ్ పశువుకు రూ.30వేలు గారు. రూ.400 ప్రీమియం చెల్లించిన ఎడల పశువు ఏదైన ప్రమాధశాతం మరణించినచో 3వైఐఏఆర్‌యస్ వరకు వర్తిస్తుంది. అలాగే గొర్రెలు మరియు మేకలు ఒక్కొక్కదానికి రూ.6వేల కు గాను రూ.79ప్రీమియం చెల్లించిన ఎడల 3వైఆర్ఎస్ వరకు వర్తిస్తుంది. పూర్తిగా సమాచారం కొరకు మీ రైతుభరోసా కేంద్రం పశుసంవర్ధక సహాయకుడిని గాని లేదా పశువైద్య కేంద్రం కానీ సంప్రదిం చవలసిం దిగా పాడి రైతులు మరియు గొర్రెల కాపరులకు తెలియజేయ డమైంది. ఈ కార్యక్రమంలో కడప డివిజన్ ఉప సంచాలకులు వెంకట రమణ య్య, బ్రహ్మంగారి మఠం సహాయ సంచాలకులు డా.వెంకట సుబ్బయ్య, ఇన్సూరెన్స్ మీడియేటర్ కార్తికేయ రెడ్డి, పలుగురాళ్ల పల్లె సర్పంచ్ మార్తమ్మ భర్త జయన్న, పెద్దిరాజుపల్లె, పలుగురాళ్లపల్లె పశువైద్యాధికారి డా.నిత్యానంద్, సచివాలయ సిబ్బంది, గోపాలమిత్రలు, పాడిపశువు రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-వేంపల్లె: వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యం పై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్ఎంపి వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాపన్న రాయల్ తెలిపారు అంతర్జా తీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ రుతుపవనాల కదలికలో మార్పు వచ్చిందన్నారు. వీటి ప్రభావం వల్ల వర్షాలు కూడా వస్తున్నాయని తెలిపారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. బహుశా వేసవి ముగిసి వర్షాకాలం ప్రారంభమైందన్నారు. ఇలాంటి సీజన్లోనే వివిధ రకాల వ్యాధులు సంభవిస్తాయన్నారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో జ్వరాలు జలుబు తదితర వ్యాధులు విజృంభించాయన్నారు. ఎలాంటి చిన్నపాటి ఆరోగ్య సమస్యలు వచ్చినా అందుకు అందుబాటులోనే వైద్యశాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. రెండు లేదా మూడు రోజులకు మించి జ్వరాలు ఒళ్ళు నొప్పులు ఉంటే వైద్యం చేయించుకోవాలని కోరారు. ఎక్కువ రోజులు జ్వరం ఉంటే తట్టువంటి వ్యాధికి దారి తీసే అవకాశం ఉందన్నారు అంతేకాకుండా ప్రతి ఒక్కరూ శారీరక మానసిక ఆరోగ్యం పొందడం కోసం ప్రతిరోజు వ్యాయామం, యోగ, ధ్యానం చేయాలని అలాగే ప్రతిరోజు ప్రతి ఒక్కరూ కనీసం అరగంటసేపు కాలినడక నడవాలని తెలియజేశారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల శారీరక ఎదుగుదల తదితర అంశాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అలాగే వర్షపు నీరు నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరవని పాపన్న రాయల్ స్పష్టం చేశారు.

జనసేన బలోపేతానికి కృషి: అతికారి దినేష్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడి కృషి చేస్తానని రాజంపేట నియోజక వర్గం జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని స్థానిక కోదండరామాలయ వెనుకభాగాన అతికారి దినేష్ 33వ పుట్టినరోజు వేడుకలను జనసేన కార్యకర్తలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఈయన ఒంటిమిట్టకు రావడంతో జనసేన పార్టీ నాయకులు పవన్‌కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం దినేష్ కేక్ కట్ చేసి తన 33వ పుట్టినరోజును జనసేన కార్యకర్తలు, అభిమానుల మధ్య జరుపుకోవడం శుభసూచికమని చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన కార్య కర్తలు, నాయకులు కానీ వీర మహిళలు అధికారంలో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల పక్షాన ఉండి పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతామన్నారు. రాబోవు రోజుల్లో పవన్‌కల్యాణ్ వారాహి యాత్ర ఘనంగా జరుగుతుందని రోజురోజుకు పవన్‌కల్యాణ్ గ్రాఫ్ పెరిగిపోతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల జనసేన పార్టీ కార్యకర్తలు కత్తి నరసింహ, టైలర్ రమణ, కత్తి చిన్న, నక్కల చిన్నయ్య, పెద్దఎత్తున జనసేన నాయకులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర - రాయచోటి : సంబేపల్లి మండలానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి తనుశ్రీల కవల పిల్లలు దేవిష్ రెడ్డి, దేవి షా రెడ్డి) లా లయ ఫంక్షన్ హాల్ లో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో కూనాసి సుబ్బరాజు యాదవ్, సంబేపల్లి శశిధర్ రెడ్డి, దుగ్గనపల్లి వెంకటరామిరెడ్డి, కుర్రపోతుల శివశంకర్, గురిగింజ కుంట, శివకుమార్ నాయుడు సంబేపల్లి రామచంద్ర, సంబేపల్లి హరి, బుజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన మండల విద్యాశాఖ అధికారులకు సన్మానం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లి మండలానికి నూతనంగా మండల విద్యాశాఖ అధికారి ఒకటి (1)గా నియమతులైన పి రెడ్డి భాషా అదేవిధంగా పలమనేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్) ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి రెండు(2)గా నియమి తులైన సుబ్రహ్మణ్యం రెడ్డి ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పచ్చార్ల సుధాకర్ మరియు యుటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్, ఎస్ టి యు నాయకులు భాస్కర్ రెడ్డి లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నూతనంగా నియమిం చబడిన మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయు లకు మరియు విద్యార్థు లకు నాణ్యతతో కూడిన విద్యను అందించడంలో సహకరించాల్సిందిగా కోరారు. విద్యాశాఖ అధికారులను శాలువలతో మరియు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా నియమితులైన విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ఎటువంటి సమస్య ఉన్న తాము పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు, యుటిఎఫ్, సీపీస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకటేశ్వర్లు, చంగల్ రాయులు, సుబ్రహ్మణ్యం, నందకుమార్, జయరామయ్య మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సన్నాహక సదస్సు తరలిన కార్యకర్తలు

విశాలాంధ్ర- రామసముద్రం: చిత్తూరు జిల్లాలో గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో జరిగినటువంటి ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి బలోపేత దిశగా సభ జరిగింది ఈ సభకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ హాజరయ్యా డు ఈ సభకు రామసముద్రం మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తల వెళ్లారు జులై 3వ వారంలో హైదరాబాదు లో 20 లక్షల మందితో జరిగే మహాసభను జయప్రదం చేయుట కోసం రాజ్యాధికార పోరాటానికి నాంది పలికే లక్ష్యంతో జరుగుతున్న ఈ సదస్సుకు కిందిస్థాయి నాయకులను, కార్యకర్తలను సమాయత్తం చేసినట్లు చెప్పారు.

జోన్-4 పరిధిలో వివిధ విభాగాలకు సాధారణ బదిలీల కౌన్సిలింగ్

విశాలాంధ్ర-కడప : ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జోన్-4 పరిధిలో వివిధ విభాగాలకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయంలో గురువారం రోజు రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు సాధారణ బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ కౌన్సెలింగ్ ఉదయం 11 గంటలకు నుంచి నిర్వహించామన్నారు.ఈ కౌన్సెలింగ్ జోన్-4 పరిధిలోని ఉద్యోగులు పాల్గొన్నారు. ఎంపిహెచ్ ఈఓలు-116 మందికి కౌన్సిలింగ్ నిర్వహించగా వారిలో 54 మంది రిటెన్షన్(సేమ్ ప్లేస్) కోరుకున్నారు. మిగతా వారు కౌన్సెలింగ్ లో పాల్గొని వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారన్నారు. రేడియోగ్రాఫర్లు-9 మందికి ,ఏ ఎస్ ఓ లు-3, డై ఎస్ ఓ లు-9 మందికి, ఎన్ఎంఏ-1కి, సీనియర్ అసిస్టెంట్లు-146 మందికి, ఆఫీస్ సూపరింటెండెంట్లు-9 మందికి కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. ఈ కౌన్సెలింగ్ కొనసాగుతూ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు అథావుళ్ళ, బత్తినయ్య, సతీష్, శ్రీనివాసులు, ఏయెస్ఓ కరుణాకర్, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారం

విశాలాంధ్ర - రాయచోటి : అన్నమయ్య జిల్లా సంబేపల్లీ మండలం నారాయణ రెడ్డి గారి పల్లె గ్రామం కే.హరిజనవాడలో మాతమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది.ఈ జాతర మహోత్సవంలో రాయచోటి పట్టణానికి చెందిన వైసిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి(కోడి శీనా) హాజరయ్యారు.వీరికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.దారి పొడవునా ఆడపడుచులు వీరికి కర్పూర హారతులతో నీరాజనం పలికారు.అనంతరం అమ్మవారికి పూలమాల సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంప్రదాయాలను గౌరవిస్తూ జాతర మహోత్సవం ను జరుపుకోవడం చాలా సంతోష దాయకం అని అన్నారు.అదేవిధంగా ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారికి తెలియజేశారు. వారివెంట అర్‌యంపి డాక్టర్ రంజిత్ రాయల్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

సంబేపల్లె గ్రామ సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - రాయచోటి : సంబేపల్లె గ్రామ సమస్యలపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చర్చించారు. గురువారం సంబేపల్లె లో మెడికల్ స్టోర్ అన్నారెడ్డి స్వగృహంలో స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలుతో కలసి శ్రీకాంత్ రెడ్డి చర్చించారు.సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.రూ 1.20 కోట్ల నిధులుతో చేపట్టిన గుహేశ్వరి పశుపతి నాథ ఆలయం, రూ 1.18 కోట్ల నిధులుతో చేపట్టిన శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం నిర్మాణ పనుల స్థితిగతులపై ఆయన ఆరా తీశారు.సంబేపల్లె లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాలుపైన , మోడల్ స్కూల్ నిర్మాణాలపై శ్రీకాంత్ రెడ్డి చర్చించారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,వైఎస్ఆర్ సిపి నాయకులు వివి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర,మాజీ సర్పంచ్ దేవపట్ల వెంకట రమణా రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, నూకల సురేంద్ర ,డీలర్ సుధీర్ రాజు,నూకల రామలింగయ్య, విశ్రాంత సైనికుడు నరేష్, వార్డు సభ్యుడు మద్దె నరసింహులు నాయుడు, నాగముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో ఘనంగా అతికార దినేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- సిద్దవటం : రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్ పుట్టిన రోజు సందర్భం గా రాజంపేట జనసేన నాయకుల ఆధ్వర్యం లో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట రాజంపేట స్థానిక పాత బస్టాండ్ నందు భారీ బాణసంచా పేలిచి ఆయనకు స్వాగతం పలికారు అనంతరం అక్కడ భారీగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ముఖ్యఅతీథి జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్రతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు తరవాత రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసిన దినేష్‌కు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, ఘనస్వాగతం పలికి భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 25 కేజీల కేకును పార్టీ నాయకుల సమక్షంలో కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు రెడ్డిరాణి, రూప, కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంద్రా రంజిత్, జోగినేని మణి, ఉగ్రణం హేమంత్, జోగినేని మణి మాదాసు నరసింహ, కోలాటం హరికృష్ణ, పోలిశెట్టి శ్రీనివాసులు, సుండుపల్లి రాజా, కొండలగారిరవి, గుగ్గిళ్ళ చిన్నా, నాగార్జున శంకరయ్య, వెంకటేష్, నాగేష్, సలీం, ప్రశాంత్, మస్తాన్ రాయల్, తదితరులు పాల్గోన్నారు.

రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే: చమర్తి

విశాలాంధ్ర - రాజంపేట: రానున్నది తెలుగు దేశం ప్రభుత్వమే అని టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. గురువారం రాజంపేట మండల కేంద్రంలోని డిబిఎస్ పల్లెలో వెలసిన శ్రీ మాతమ్మ తల్లి అమ్మవారి జాతర సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం గ్రామంలోని గ్రామస్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జగన్ రాజు మాట్లాడుతూ రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని రాష్ట్ర అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యమన్నారు.పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పూర్ టు రిచ్ ద్వారా నిరుపేద ప్రజల అభివృద్ధే లక్ష్యమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ విజయాన్ని అందించాలని కోరారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన జగన్ రాజుకు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు. అలాగే మాతమ్మ, గంగమ్మ, రామాలయం దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు గారిని గ్రామస్థులు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు టిడిపి మండల సీనియర్ నాయకులు జీవి సుబ్బరాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,విజయ్ కుమార్ నాయుడు,గోపాల్ నాయుడు శేషారెడ్డి,కేతా రాజశేఖర్,గురు నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



హోంగార్డు కుటుంబానికి బీమా చెక్కును అందజేసిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప : కడప జిల్లాలోని పులివెందుల పోలీస్ స్టేషన్లో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డు ఎస్.బాబా ఫక్రుద్దీన్ (హెచ్.జి 820) కుటుంబానికి రూ. 30,00,000 ప్రమాద బీమా మొత్తాన్ని, కుమార్తె పేరున మరో రూ. 8 లక్షల ఫిక్సెడ్ డిపాజిట్ ను (మొత్తం రూ. 38,00,000) చెక్కు రూపంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బాబా ఫక్రుద్దీన్ సతీమణి షేక్ షమీమ్ కు గురువారం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ హోమ్ గార్డు కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తించే హోమ్ గార్డు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) తుషార్ డూడి, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఆర్.ఐ సోమశేఖర్ నాయక్, యాక్సిస్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మత్తులు చేయండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని జగనన్న లే అవుట్‌లో నీటి సరఫరాకు ఉద్దేశించిన పైపులైన్ దెబ్బతినడంతో నీరు వృధా అవుతూ రహదారులు బురదమయం అయ్యాయని గృహ లబ్దిదారులు వాపోతున్నారు. ఇక్కడి మినీ ట్యాంకు సమీపంలోనే పైపులైన్ దెబ్బతింది. వాహనాల రాకపోకల కారణంగానే పైపులైన్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా రహదారి ఛిద్రంగా మారి రాకపోకలకు అసౌకర్యంగా తయారైంది. మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టి విలువైన నీటి వృధాను అరికట్టడంతో పాటు వాహనాలకు అసౌకర్యం లేకుండా చూడాల్సిన బాధ్యత సంబందిత అధికారులపై ఉందని వారు గుర్తుచేస్తున్నారు.

బిజెపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - మైదుకూరు : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం ఈరోజు మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలంలో బూతు స్థాయి ఇంటింటి ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మైదుకూరు మండల అధ్యక్షుడు రామకృష్ణ చాపాడు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు రమణయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరమామిళ్ల పట్టణం లోని రైతు భరోసా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గం లోని ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల గురిం చి ఏడు మండలాల్లో పనిచేసే ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కడప జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ హెచ్ వెంకటసుబ్బయ్య, డిపిఎం కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులకు 8 రకాలు అయినా విత్తనాలు 10000 విలువ చేసే వ్యవసాయ కిట్లు మరియు విత్తనాలు ఉచితముగా సరఫరా చేయబడునని వారన్నారు.. అదేవిధంగా ఈ 10000 విలువ చేసే మొత్తం తిరిగి కట్టవలసిన పనిలేదని కావున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ మంచి అవకాశాన్ని ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ స్కూలు బస్సులు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప కేంద్రీయ విద్యాలయ స్కూలు బస్సులు పునరుద్ధరించాలని, ఆర్టీసీ ఆర్.ఎంకి బుధవారం టీడీపీ కడప సిటీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప కేంద్రీయ విద్యాలయ స్కూలు పునఃప్రారంభం అయి ఐదు రోజులవుతున్న ఇంతవరకు స్టూడెంట్‌కు బస్సు పాసులు ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. ప్రతి సంవత్సరం స్టూడెంట్ బస్సు పాసులు ముందే ఇచ్చి బస్సులు పంపేవారు ఈసారి అలాగాకుండా బస్సులు పంపి 60 రూపాయలు కలెక్ట్ చేయడం చాలా దారుణమని దయవుంచి స్టూడెంట్‌కు పాసులు ఈరోజు నుంచే మంజూరు చేయాలని కోరడం జరిగిందని, ఇందుకు ఆర్ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి స్టేట్ బిసి సెల్ కార్యదర్శి కోయిలకుంట శ్రీనివాసులు డివిజన్ ఇన్చార్జిలు బండి జయశంకర్ 47 డివిజన్ కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి షేక్ ఆదిల్ షేక్ ఆరిఫ్ షేక్ ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని సిద్దవటం-భాకరా పేట మార్గ మద్యంలో ఉన్న పరమాత్మాసేవా వృద్దాశ్రమంలోని వృద్దులకు నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిగారైన సుబ్బమ్మ మూడవ వర్ధంతిని పురస్కరించు కొని వృద్దులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆశ్రమం వ్యవస్థాపకులు మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాతృ మూర్తికి ఆత్మ శాంతి కలగాలని ఇటువంటి అన్నదానం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు.

విద్యుత్ బాదుడుపై మరో విద్యుత్ ఉద్యమానికి సమాయత్తం

30 న విద్యుత్ భవన్ వద్ద ఆందోళన ..సంతకాల సేకరణలో అఖిలపక్ష నేతలు

విశాలాంధ్ర-కడప రూరల్ : జగన్, మోడీ పాలనలో సర్వం బాదుడేనని, అభివృద్ధిని విస్మరించి, ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ల సేవలో పాలకులు తరిస్తున్నారని అఖిలపక్ష నేతలు ధ్వజమెత్తారు. విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ గురువారం సిపిఐ నేతృత్వంలో గర్ల్స్ కాలేజ్ దగ్గర గల విద్యుత్ సబ్ స్టేషన్ బిల్లులు చెల్లింపు కేంద్రం వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం నాయకులు రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు అలీఖాన్, టిడిపి నాయకులు జలతోటి జయకుమార్, బీసీ మహాసభ నేత అవ్వారు మల్లికార్జున, బిఎస్‌పి నేత గుర్రప్ప, ఎన్ఆర్‌సి జేఏసీ నేత బాబు భాయ్, పుర ప్రముఖులు జానుమద్ది విజయభాస్కర్, జెవి రమణ, వామపక్ష నాయకులు డబ్ల్యూ రాము, రమణయ్య, లోక్‌సత్తా శ్రీకృష్ణ, ఆప్ నేత శ్రీనివాసులు, ఎస్‌డిపిఐ నాయకులు జాహీర్, సిహెచ్ ఆర్‌డి శివారెడ్డిలు మాట్లాడుతూ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. వినియోగించిన విద్యుత్ బిల్లులే కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీల పేరిట రాష్ట్ర ప్రభుత్వం అధిక వసూళ్లకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుల కోసం కేంద్రం చెప్పినట్లు జగన్ ప్రభుత్వం తలాడిస్తూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తున్నారని, ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్ లు బిగించి కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్లు దోచి పెట్టేందుకు జగన్ ప్రభుత్వం సన్నద్ధం కావడం దారుణమన్నారు. ఆదానీ స్మార్ట్ మీటర్ల కంపెనీ ప్రారంభించడం, స్మార్ట్ మీటర్లు పెట్టాలని మోడీ ఆదేశించడం, జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల టెండర్లు పిలవడం ఇవన్నీ అదాని కంపెనీకి ప్రజల సొమ్మును ధారాదత్తం చేసే కుట్రలో భాగమేనన్నారు. బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్నదన్నారు. ప్రతి పక్షంలో ఉండగా బాదుడే బాదుడని విమర్శించిన జగన్మోహన్ రెడ్డి విద్యుత్ దోపిడీ దొంగగా మారాడన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాదుడుపై ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సమాయత్తం కావాలన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి రావాలన్నారు. జగన్ విద్యుత్ బాదుడు ను నిరసిస్తూ ఈనెల 30వ తేదీ న విద్యుత్ భవన్ వద్ద జరిగే ఆందోళనలో పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, నాగ సుబ్బారెడ్డి,ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, నగర సహాయ కార్యదర్శిలు కెసి బాదుల్లా, మద్దిలేటి వివిధ ప్రజా సంఘాల నాయకులు టక్కోలి మనోహర్ రెడ్డి, గంగా సురేష్, ఆర్ బాబు, బ్రహ్మం, దస్తగిరి, భాగ్యలక్ష్మి, వెంకట్ రాముడు, నాగేశ్వరరావు, సిఆర్‌వి ప్రసాద్, రామ్మోహన్ రెడ్డి, మురళి, ఫరూక్, మాసా కోదండరాం, సుబ్బరాయుడు, నారాయణ, శివ నాగేంద్ర, మైనుద్దీన్, పుల్లయ్య, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి: సీపీఐ

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండలంలో ఉన్న రైతుభరోసా కేంద్రాల లో రైతులకు ఎరువు లు, విత్తనాలు అందు బాటులో ఉంచాలని రైతుసంఘం సీపీఐ సీనియర్ నాయకులు అంకిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీలతో విత్తనాలను అందుబాటులో ఉంచాలని, సీజన్‌లో రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఎరువులు కూడ అధిక రేట్లతో అమ్మకాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం కొన్ని ఎరువుల దుకాణాలపై నిఘా ఉంచాలన్నారు. బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ పంటకాలం కాలువలో కంప చెట్లను తొలగించి పెండింగ్‌లో ఉన్న కాలువ పనులను పూర్తి చేసి ప్రతి చెరువు కింద ఉన్న పంటలకు అందించే విధంగా చూడాలని సీపీఐగా రైతుసంఘం నాయకులుగా రైతుల పక్షాన సమస్యలను అడగటం జరుగుతుందన్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.

స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఉపసంహరించుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర- జమ్మలమడుగు : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ట్రూ ఆఫ్ చార్జీలను స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించు కోవా లని సిపిఐ ఏరియా కార్యదర్శులు మూలే వెంకట సుబ్బారెడ్డి ప్రసాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడి కార్యాల యం నందు సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలతో ప్రజలపై అల్లాడుతుంటే మరోవైపు విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరిచే ప్రయత్నం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ బోర్లకు మీటర్ల బిగించిన ఆలోచన ఉపసంహరించుకోవాలని ఉచిత విద్యుత్తును రైతులకు కొనసాగించాలని అనేక దపాలుగా ప్రభుత్వానికి విన్నవించు కుంటున్న నిమ్మకు నేరెత్తినట్లు ప్రభుత్వం వ్యవహరించడం దారుణమని వారు అన్నారు. నిత్యవసర వస్తువులు గ్యాస్ ధరలు బస్ చార్జీలు అనేక ప్రతి వస్తువు పైన ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం పెంచుకుంటూ పోతుంటే మరి రాష్ట్రంలో పేద ప్రజలు బ్రతికె దీ ఎలా అనే ఆలోచనలో పడ్డారని వారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని వెంటనే ఉపాసంహించుకోవాలని ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర జగన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జేవికే యాప్ నందు విద్యార్థుల బయోమెట్రిక్

విశాలాంధ్ర-సిద్దవటం : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంజూరు చేసిన పాఠ్య పుస్తకాలు, బ్యాగు, షూలకు సంబందించి జేవికే యాప్ నందు విద్యార్థుల చేత బయోమెట్రిక్ వేయించారు. సిద్దవటం దిగువపేట బేల్దారివీధిలోని ఎంపిపి మెయిన్ స్కూల్ నందు గురువారం ఎన్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో, ఉపాధ్యా యులు విశాలక్షి, పాలెం ఓబయ్య, గీత, స్వర్ణలత లు జేవికే యాప్ నందు విద్యార్థుల బయోమెట్రిక్ వేయించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు షేక్ కరీమున్నీసా, లక్ష్మి ప్రసన్న, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

విచారణ పేరుతో పోలీసులు కొట్టడం చట్టవిరుద్ధం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విచారణ పేరుతో పోలీసులు విచక్షణారహితంగా హింసించడం చట్ట విరుద్ధం అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. పోలీసుల చేతిలో గాయపడి పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్సపొందుతన్న ఓబులేసును మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పరామర్శించారు. అనతరం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాజుపాళెం మండలం గాదెగూడూరు గ్రామంలో ఒక వృద్ధురాలు గాయాలతో అనుమానాస్పదంగా మృతి చెందడంతో రాజుపాళెం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారన్నారు. ఈ విచారణలో భాగంగా అనుమానితునిగా వెంగళాయిపల్లెకు చెందిన ఓబులేసును తీసుకువచ్చి విచక్షనా రహితంగా పోలీసులు హింసించడం దుర్మార్గమైన చర్య అన్నారు. పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న ఓబులేసు అనారోగ్యానికి గురికావడంలో చికిత్స నిమిత్తమై ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో చేర్పించారన్నారు. కానీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మేల్కొన్న పోలీసులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించారన్నారు. ఇత దారుణంగా అన్యాయంగా పోలీసులు విచక్షణారహితంగా హింసించిన పోలీసులు ఉన్నత అధికారిని ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో అసాంఘీక కార్యకలాపాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నా పట్టించుకోకుండా శాంతి భద్రతలు కాపాడటంలో ఏఎస్‌పీ విఫలం చెందరన్నారు. ఇకనైనా ప్రొద్దుటూరు నియోజికవర్గంలో శాంతిభద్రతులకు విఘాతం కలగకుండా పోలీసు అధికారిణి పర్యవేక్షించాలని కోరారు. పోలీసుల చేతిలో గాయపడిన ఓబులేసు నిరుపేదవాడని అతని చికిత్సకయ్యే ఖర్చులు పోలీసులే భరించి ఓబులేసు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

క్రిష్టియన్లకు ప్రత్యేక కార్పొరేషన్ హామీపై హర్షం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో క్రిష్టియన్ల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధా న కార్యదర్శి నారాలోకేష్ హామీ ఇవ్వడం హర్షదాయకమని టిడిపి క్రిష్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీ సురేష్ హర్షం వ్యక్తం చేశారు. పాదయాత్ర సందర్భంగా వివిధ జిల్లాల్లో క్రిస్టియన్లు ఇచ్చిన వినతుల మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరిలో యువగళం పాదయాత్రలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసి ప్రకటించడం పట్ల రాష్ట్రంలోని క్రిస్టియన్ల తరువున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నా రు. టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ క్రిస్టియన్లకు కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు నిధులు కేటాయించడం తో పాటు స్మశానవాటికలకు స్థలాలు, చర్చిలకు స్థలాలు, ఫాస్టర్ లకు గృహనిర్మాణం, ఫాస్టర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు, ఫాస్టర్ లకు వివాహ రిజిస్ట్రేషన్ సులభతరం, క్రిస్టియన్ భవన్ నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని లోకేష్ ప్రకటించడం హర్షదాయకమన్నారు. వైకాపా ప్రభుత్వ నాలుగు సంవత్సరాల పాలనలో క్రిస్టియన్లు తీవ్రంగా నష్టపోయారని, ఇంతవరకు ఎలాంటి లబ్ధి చేకూరాలేదని తెలిపారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే క్రిస్టియన్ల సంక్షేమం కోసం ఇచ్చిన ఏ ఒక్క హామీని జగన్ నెరవేర్చలేదని సురేష్ విమర్శించారు. క్రిస్టియన్ ల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని, అందుకు రాష్ట్రం లోని క్రిస్టియన్లు తెదేపాకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో క్రిష్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్, జనార్దన్, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉద్దీన్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకుడు వెంకట సుబ్బయ్యలు పాల్గొన్నారు.

బెస్తల జీవితాలతో చెలగాట మాడుతున్న సీఎం జగన్

పాత పథకాలు లేవు... కొత్తవి రావు - పథకాలు పునరుద్ధరించకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు
మత్స్యశాఖ కార్యాలయం వద్ద నిరసనలో యాటగిరి రాంప్రసాద్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బెస్తల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలను జగన్ సర్కార్ రద్దు చేసి మత్స్యకారుల జీవనోపాధిపై ఉక్కు పాదం మోపింది. ఉన్న పథకాలు లేక... కొత్తవి రాక మత్స్యకారుల జీవనం అతలా కుతలంగా మారిందని టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను వెంటనే పునరుద్ధరించి అమలు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళనలో చేపడతామని బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ హెచ్చరించారు. పలు సమస్యలపై గురువారం యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో మత్స్యశాఖ కార్యాలయం వరకు బెస్తలు ర్యాలీ నిర్వహించి, బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యాటగిరి రాంప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో మత్స్య సహకార సంఘాల అభివృద్ధికి, సభ్యుల సంక్షేమం కోసం అన్ని చెరువులకు, రిజర్వాయర్లకు ఉచితంగా చేప పిల్లలను సరఫరా చేసేవారని సంఘాల సభ్యులకు సంబంధించిన పనిముట్లు ఐస్ బాక్సులు, సైకిళు, ద్విచక్ర వాహనాలు, మూడు, నాలుగు చక్రాల వాహనాలు, వివిధ రకాల పథకాలను 75% సబ్సిడీతో అందించేవారని పేర్కొన్నారు. సహకార సంఘాల సభ్యులు ఇంటి నిర్మాణాల కోసం ప్రభుత్వ ఆర్థిక సహకారంతో పాటు మత్స్యశాఖ అదనంగా రూ. 37,500లు ఇచ్చే వారని చేపలు పడుతూ ప్రమాదవుశాతు మరణిస్తే సంఘంలోని ప్రతి సభ్యుడికి బీమా సౌకర్యం కల్పించే వారని మహిళా సంఘ సభ్యులకు స్వయం ఉపాధి కింద రుణాలు ఇచ్చేవారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మత్స్యకారులకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కృషితో 50 సంవత్సరాలకే పెన్షన్ అందించిన ఘనత చంద్రబాబు గారిదేనన్నారు. కాగా జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ పథకాలను ఊచకోత కోసి మత్స్య సహకార సంఘాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. కొత్త పథకాల ఆలోచన కూడా చేయని దుర్మార్గపు పాలన కొనసాగుతున్నదని ఆరోపించారు. చేపల వేట నిషేధ కాలంలో ఇచ్చే మత్స్యకార భృతిని తీర ప్రాంతాల్లోని మత్స్యకారులకు ఇస్తూ... రాయలసీమకు చెందిన బెస్తలకు ఇవ్వకపోవడం వివక్ష కాదా అని ఇలా అనేక సమస్యలపై మూడు వారాల్లో స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బెస్తలు ఏకమై ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా మత్స్యశాఖ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం ఈ మేర జిల్లా మత్స్య శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు మల్లె వెంకటసుబ్బయ్య, జిల్లా కన్వీనర్ వై.శ్రీనివాసులు, టీడీపీ బెస్త సాధికార కమిటీ నాయకులు, అర్ సిపి నాయకులు చేపల సుబ్బరాయుడు, బెస్త నేతలు పోలి సాయి, ఆవుల వెంకటేష్, పిల్లి సూరి, వర్దిబోయిన రాము, చక్రి, రెడ్డయ్య, రమణ, సుగ్రీవ, గడ్డం శ్రీను, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ మార్నింగ్ విసిట్లో భాగంగా కడప నగర అభివృద్ధి పనుల్లో భాగంగా జరుగుచున్న రాజీవ్ మార్క్ రోడ్ మరియు రాజీవ్ పార్క్ పనులను ఇంజనీరింగ్ విభాగ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా రోడ్డులకు ఇరువైపులా ఫుట్ పాత్ నిర్మాణ పనులను రోడ్డు నుండి షాపుల వరకు ఏర్పాటు చేయు విధంగా చర్యలు తీసుకోవాలని డివైడర్లను ఆర్ట్ ఇన్సులేషన్స్ చేయుటకు పెడిస్టల్ నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. డివైడర్ మొదటి నుండి చివరి వరకు ఒకే లెంత్లను ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఫిక్సింగ్ వర్క్ కేటాయించిన తేదీలోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగా అధికారులకు సూచించారు. రాజీవ్ మార్గనందు సెంటర్ లైటింగ్ ఈ వారంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రోడ్డుకి ఇరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేయాలని డివైడర్ నందు మొక్కలను ఏర్పాటు చేయు విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. జూన్ చివరి తేదీలోగా పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాల ని ప్రజలకు పూర్తులుగా అందుబాటులోకి వచ్చే విధంగా తగిన ప్రణాళికలను సిద్ధం చేయు విధంగా చర్యలు చేపట్టవలసిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు.

ఘనంగా అతికారి దినేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- సిద్దవటం : మండల కేంద్ర మైన సిద్దవటంలో గురువారం జన సేన నాయకు డు అతికారి దినేష్ 32వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సిద్దవటం పంచాయతీ కార్యాలయం ఎదుట జనసేన నాయకుడు అతికారి దినేష్ జన్మదిన వేడు కల సందర్భంగా 20 కే.జీ ల కేక్ ను కట్ చేశారు. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా అభిమానులు బాణాసంచాను పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఉన్నత పదవులు పొందాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహిం చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సేవచేసేందుకు తనవంతుగా కృషి చేస్తున్నానన్నారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భవనాశి ఓబులయ్య, మోడెం నాగరాజు, పోలిశెట్టి శ్రీనివాసులు, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

వేలూరుకు సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లె: పులివెందుల పట్టణం లోని స్థానిక స్నేహిత అమృత హస్తం సేవాస మితి కార్యాలయంలో గురువారం బాడీ ఫ్రీజర్ వితరణ అందించిన కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇంచార్జ్ వేలూరు శ్రీనివాస్ రెడ్డికి ఘనసత్కారం లభించింది. ఇటీవల అయన తల్లిదండ్రులు వేలూరు చిన్న గంగిరెడ్డి, లక్ష్మీదేవమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి సేవా సమితికి బాడీ ఫ్రీజర్ వితరణ అందించారు. ఈ క్రమంలో ఆయన సేవలకు గుర్తుగా సేవా సమితి అధ్యక్షులు రాజు, సభ్యులు దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ సామాజిక బాధ్యతగా తన వంతు సహాయంగా బాడీ బ్రీజర్ ను అందించానన్నారు. భవిష్యత్తులో కూడా రాజకీయాల కతీతం గా మరిన్ని సేవలందిం చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. సేవా సమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ అడిగిన వెంటనే బాడీ బాడీ ఫ్రీజర్ ను శ్రీనివాస్ రెడ్డి వితరణగా అందజేయడం అభినందనీయ మన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవలు అందిస్తారని తాము ఆశిస్తున్నట్లు రాజు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, పట్టణ అధ్యక్షులు, సభ్యులు సురేష్, రాజా, నాగ వెంకటేష్, ద్వారకనాథ్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : వాహన చోదకులందరు నియమ నిబంధనల ప్రకారం ట్రాఫిక్ రూల్సు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని ప్రయాణం సులభతరంగా అవుతుందని ఒంటిమిట్ట ఎస్ఐ మధు సూదన్‌రావు అన్నారు. గురువారం ఒంటిమిట్టలో ఎస్ఐ వాహనాల తనిఖీ, మహిళలకు దిశ యాప్, ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు ఆర్‌సి, లైసెన్స్, ఇన్సురెన్స్ తప్పనిసరిగా ఉండాలని టూ వీలర్ అయితే హెల్మెట్, ఫోర్ వీలర్ అయితే సీటుబెల్టు తప్పక వాడాలని లేనిపక్షంలో అపరాధ రుసుం పడుతుందన్నారు. వాహన చోదకులు మద్యం సేవించి వాహనం నడపరాదని ఇది చట్టవ్యతిరేకమన్నారు.

ఇర్షద్ అహమ్మద్‌ను సన్మానించిన ఎస్టీయు కడప నగర శాఖ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నూతన మండల విద్యాధి కారి- 2గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇర్షద్ అహమద్‌ని మండల విద్యాధికారి నారాయణని కడప నగర శాఖ ఎస్టియు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన మండల విద్యాధికారి ఇర్షాద్ అహమద్ మాట్లాడుతూ " సీనియర్ మండల విద్యాధికారి -1 నారాయణ సహాయ సహకారాలతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటించాలని, వృత్తి ధర్మాన్ని చక్కగా నిర్వర్తించి మండలాన్ని విద్యాభివృద్ధి లో అగ్రగామిగా నిలుపాలని ఆకాంక్షించారు." ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎండి ఇలియాస్ బాష, ఎస్టీయు రాష్ట్ర మునిసిపల్ కన్వీనర్ టి.రవిశంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవ రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి మహబూబ్ బాష, జిల్లా మైనారిటీ కన్వీనర్ నజీబుల్లా, రీజినల్ కన్వీనర్ అబ్దుల్ వాజిద్, నగర అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు సాదిక్ అలీ/సంజీవ్ రాయుడు, ఆర్థిక కార్యదర్శి అస్లాం, ఎస్టియు నాయకులు ఆసిఫ్, అర్షద్ మరియు మండల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



జగనన్న సురక్షను పకడ్బందీగా అమలు చేయాలి

- ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయండి
- జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర - రాయచోటి : ప్రజల అవసరాలను తీర్చుటకై రూపొందించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ గిరీషా పిఎస్ పిలుపునిచ్చారు. గురువారం "జగనన్న సురక్ష కార్యక్రమం" పై కలెక్టర్ గిరీషా పిఎస్, ఆర్ డిఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్ లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ ఓ సత్యనారాయణ, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా కోఆర్డినేటర్ మనోహర్‌రాజు, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ జగనన్న సురక్ష స్పెషల్ ఆఫీసర్ లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహణపై సచివాలయ ఉద్యోగులకు, వలంటీర్లకు శిక్షణ ఇవ్వా లన్నారు. జూన్ 24 నుంచి 30 వ రకు పట్టణ, గ్రామ వార్డుల్లో వలంటీర్, గృహ సారధులు ఇంటింటికి వెళ్లి కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రచారం నిర్వహించడంతో పాటు ప్రజల సమస్యలను నమోదు చేసుకోవాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే నుంచి సర్పంచ్, గృహ సారధుల వరకు అందరిని భాగస్వామ్యం చేయాలన్నారు. క్యాంపు రోజు అన్ని సిద్ధం చేసుకో వాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములు కావాలన్నారు. జగనన్న సురక్ష యాప్‌ను ప్రారంభించిన అనంతరం వారం పాటు వలంటీర్ గృహ సారధులు ఇంటింటికి వెళ్లి అమవుతున్న పథకాలకు సంబంధించి ప్రజలకు చర్చించాలన్నారు. సమస్యలను గుర్తించడంతో పాటు వివరాలను నమోదు చేసుకొని సంబంధిత డిజిటల్ అసిస్టెంట్లకు ఇవ్వాలన్నారు. ఆయా సమస్యలపై డిజిటల్ అసిస్టెంట్లు ఈ సర్వీస్ ద్వారా తప్పనిసరిగా సర్వీస్ రిక్వెస్ట్ నమోదు చేయాలన్నారు. డివిజన స్థాయిలో ఆయా ఆర్డీఓలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయా లని, జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ తెలిపారు. శిబిరం నిర్వహణ ముందు నుండి వాలంటీర్లు క్లస్టర్లలో ఇంటింటికి తిరిగి ప్రజల యొక్క అవసరాలు అనగా కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, జనన ధృవీకరణ పత్రము, మరణ ధృవీకరణ పత్రము, వివాహ ధృవీకరణ పత్రము, కుటుంబ సభ్యుడి ధృవీకరణ పత్రము, మ్యుటే షన్ లావాదేవీలు, ఆధార్ కు ఫోన్ నెంబరు అనుసంధానం, పంట సాగు హక్కు కార్డు లను గుర్తించి, అవి పొందుటకు అవస రమైన ధృవపత్రా లు తెలియ చేసి శిబిరం జరిగే రోజున అందించేందు కు అవస రమైన చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. వాలంటీర్లు తమ క్లస్టర్లలో ప్రతి ఒక్కరికి శిబిరం జరిగే తేది, సమయం, ప్రదేశం తెలియ జేయలన్నారు. ప్రభుత్వం సచివా లయముల ద్వారా ముఖ్యమైన 9 సేవలను శిబిరం జరిగే రోజులలో పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన "జగనన్న సురక్ష" కార్యక్రమము ఉద్దేశ్యాన్ని అవగాహన చేసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి అలక్ష్యాన్ని సహించబోమని, ప్రజలకు సేవలు అందించే విషయంలో పొరపాట్లకు తావివ్వకుండా నిర్వహిం చాలని తెలిపారు. జగనన్న సురక్ష యాప్ పై జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులకు శిక్షణ ఇచ్చారు.

విజయసాయిరెడ్డి ని కలిసిన క్రిస్టియన్ చర్చి ఫాదర్

విశాలాంధ్ర- గుర్రంకొండ: చర్చి ఫాదర్, అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షులు జాన్ బాబు త్వరలో క్రిస్టియన్ వైసీపీ అనుబంధ విభాగాలు ఏర్పాటు చేస్తున్నట్లు బుధవారం ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఎంపీ జాతీయ వైసీపీ అనుబంధ విభాగాల కోఆర్డినేటర్ కలిసి 15 రోజు లోపల అన్నమయ్య జిల్లా క్రైస్తవ అనుబంధ విభాగాల కమిటీ ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న శాసనసభలు, ఎంపీ మిథున్ రెడ్డి, జోనల్ ఇంచార్జ్ రామచంద్ర, మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి ని కలిసి వారితో చర్చించినట్లు ఆయన తెలిపారు.

కాంత్ గాజుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదనపల్లి క్రికెట్ లీగ్

విశాలాంధ్ర-మదనపల్లి: గ్రామీ ణ ప్రాంత యువకుల ప్రతిభను వెలికి తీసి తగిన అవకాశాలు కల్పించి వారి లక్ష్యాలను సాధించేందుకు అవకాశం కల్పించా లని ఉద్దేశంతో శ్రీకాంత్ గాజుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలైలో మును పెన్నడూ లేని విధంగా మదన పల్లి లో ఫ్లడ్ లైట్స్ వెలుతురులో టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మదనపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పై టోర్న మెంటుకు ఎటువంటి ప్రవేశరుసుం లేకుండా అత్యంత భారీ వ్యయంతో ఫ్లడ్ లైట్ వెలుతురులో ఉచితంగా క్రికెట్ లీగ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ లీగ్ ను మూడు రోజులు నిర్వహిస్తారు. లీగ్ మ్యాచ్ లు జరిగేటప్పుడు వివిధ మీడియాలో లైవ్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ లీగ్ కు సంబంధించిన ప్రోమోను కూడా నిర్వాహకులు విడుదల చేశారు. పూర్తి వివరాలు త్వరలో తెలియ పరుస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మదన పల్లి క్రికెట్ లీగ్ నిర్వాహకులు జి.శ్రీధర్ కుమార్, భరత్ కుమార్ నరేష్, చంద్రశేఖర్ (శేకి), రామకృష్ణ, మమకర్, కిరణ్ కుమార్, సాయి శేఖర్ రెడ్డి, ఉదయకుమార్ పాల్గొన్నారు.

నర్స్ వరలక్ష్మికి సన్మానం

విశాలాంధ్ర- బి కొత్తకోట: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న హెడ్ నర్స్ వరలక్ష్మిని గురువారం హాస్పిటల్ సిబ్బంది, మీడియా మిత్రులు సన్మానించారు. 12 సంవత్సరాలుగా సేవలం దిస్తున్న నర్స్ వరలక్ష్మి ఇటీవల ఇక్కడి నుండి బదిలీ అయ్యారు. దీంతో ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్లు కిరణ్ ఆరిఫ్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా హాస్పిటల్‌లో పనిచేస్తూ రోగులకు సేవలు అందించిందని ఆమె రోగులకు అందుబాటులో ఉండి ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చు కుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హసీనా, సత్యం మీడియా మిత్రులు డి లోకనాథ్ రెడ్డి, బి శివ రామిరెడ్డి, కమిటీ సభ్యులు నక్క మహేష్, కళ్యాణ్, హరికృష్ణ, సిబ్బంది సునీల్ విశ్వనాథ్, నర్సులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారిలో నిర్మాణాలతో వాహనాలకు అడ్డంకి

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు పట్టణంలోని కడప రోడ్డులో ఓ భవన నిర్మాణాల కోసం జాతీయ రహదారి నందు ఇసుక, పరికరాలు, ఇంటి నిర్మాణ వస్తువులు జాతీయ రహదారిలో అడ్డంగిక తయారవడంతో పలు వాహనాలకు పాదాచారులకు ఇబ్బందికరంగా మారింది. అనునిత్యం ఈ ప్రాంతంలో కొన్ని వందల వాహనాలు వెళుతూ ఉంటాయి. ప్రధానంగా రాయచోటి,కడప, కర్నూలు,నంద్యాల, పక్క రాష్ట్రమైన తెలంగాణలోని హైదరాబాదు ముఖ్యమైన ప్రాంతా లలో కొన్ని లక్షల వాహనాలు వెళ్తుంటాయి. అంతేకాకుండా పీలేరు పట్టణం లోని వాహనాదారులు పాదాచార్యులు అనునిత్యం తిరుగుతూ ఉంటారు. అలాంటిది ఎప్పుడు రద్దీగా ఉండే ఈ జాతీయ రహదారి నందు భవన నిర్మాణాల కోసం ఇసుకను జాతీయ రహదారిపైనే ఉంచి కట్టడాలు నిర్మాణాలు చేపడుతుంటే ఎప్పటికైనా వాహనాదారులకు ప్రమాదాలుగా మారే అవకాశాలు చాలా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం కృషి చేస్తాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ 84వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాయచోటి పట్టణం లోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1939 జూన్ 22వ తేదీన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించి పేదల పక్షాన పోరాటం సాగించడంలో ఫార్వర్డ్ బ్లాక్ ముందంజలో ఉందని ఆయన తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు యువత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆశయం సిద్ధాంతాల కోసం జరిగే పోరాటంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తు, విద్యుత్ చార్జీల పేరుతో రైతులు యొక్క కష్టాన్ని దోచుకుంటూ ప్రజలను తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కచ్చితంగా 2024 జరిగే ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వారు పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులు బరిలో నిలుస్తారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానానికి స్వస్తి పలికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ముందుకు సాగాలని లేనియెడల ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టామని కలేశా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ పార్టీ నాయకులు అజ్మతుల్లా, ఖాజా హుస్సేన్, సమీర్ రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి వాసి శివప్రసాద్ కు డాక్టరేట్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మండలం శిబ్యాల గ్రామం రెడ్డివరిపల్లి కు చెందిన కోయ శివప్రసాద్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(డాక్టరేట్) గౌరవం దక్కింది. తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం లో డిపార్ట్మెంట్ ఆఫ్ బాటనీ సబ్జెక్టు నందు కమలం రకాలలోని విష్ణు,శివ, సరస్వతి, పద్మావతి కమలాల పరిశోధనలతో పాటు చేపలు పెంపకం పై జాతీయ అంతర్జాతీయ ఇండియన్ జర్నల్ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా గురువారం డాక్టరేట్ పొందిన శివప్రసాద్ మాట్లాడుతూ 64 రకాల కామలం లలో భారతీయ సంస్కృతికి చెందిన విష్ణు, సరస్వతి, పద్మావతి, శివ కమలాలను ప్రధానంగా పరిశోధనకు తీసుకోవడం జరిగిందన్నారు. వీటి నుండి నానో డ్రగ్ గా కన్వర్ట్ చేసి అంటి బ్యాక్టిరియాల్ యాంటి పంగల్ ,యాంటి కాన్సర్ మరియు సీడ్ జర్మనేషన్ మొదలుగుపైన వివద పరిశోదనలు చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుకు గాను ఈ అవార్డు రావడం జరిగిందని తెలిపారు. డాక్టరేట్ రావడానికి ప్రధాన కారణం ప్రొఫెసర్ సావిత్రమ్మ అందించిన ప్రోత్సాహకమేనన్నారు. ఈ నెల 21 న తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నందు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డాక్టరేట్ అందుకోవడం జరిగిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం సహకారం అందిస్తే భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి పరిశోదనలు చేయడం జరుగుతుందన్నారు. డాక్టరేట్ సాధించడం పట్ల శివప్రసాద్ ను కుటుంబసభ్యులు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

రైతులకు అందని శాంపుల్ వేరుశనగ విత్తన కాయలు

పక్కదారి పడుతున్న వైన్యం

విశాలాంధ్ర- బి కొత్తకోట : రాష్ట్ర ప్రభుత్వం 2023 ఖరీఫ్ లో సాగు చేసే రైతులు కుఅందించే వేరుశెనగ విత్తన కాయల్లో భాగంగా ముందుగా రైతులకు శాంపుల్ వేరుశనగ విత్తన కాయలు 20 కేజీలు బస్తా పంపిణీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ శాంపుల్ వేరుశనగ విత్తన కాయలు రైతులు కు ముందుగా అందించి దీంతో దిగుబడి ఎలా వస్తుంది? పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించాల్సిన వ్యవసాయ అధికారులు శాంపుల్ వేరుశనగ విత్తన కాయలు మాత్రం రైతులకు అందకుండా కనీసం వారికి తెలియపరచకుండా పక్కదారి పట్టిస్తున్నారని బి కొత్తకోట మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సాగు కుఇచ్చిన వేరుశనగ విత్తన కాయలు దిగుబడి బాగా వస్తుందా.. రాదా? అనే భయంతో రైతులు దిగులు పడుతున్నారు. అందుకే ప్రభుత్వం శాంపుల్ వేరుశనగ విత్తన కాయలు రైతులకు అందించి దిగబడి వస్తుందో రాదో అని ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంది. ప్రభుత్వ ఆదేశాలు తుంగలో తొక్కి వ్యవసాయ అధికారులు వారి ఇష్టానుసారం రైతులు ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారని పలు రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గత సంవత్సరం లోవచ్చిన శాంపుల్ వేరుశనగ విత్తన కాయలు కూడా ఒక్క రైతుకు కూడా అందివ్వడం లేదని గతంలోనే రైతులు ఆరోపించారు. ఈ సంవత్సరం బి కొత్తకోట మండలానికి 20 కేజీల గల వేరుశనగ విత్తన కాయలు 80 బస్తాలు వ్యవసాయ కార్యాలయానికి వచ్చినట్లు వ్యవసాయ అధికారులే తెలుపుతున్నారు . గతంలో కూడా రైతులకు శాంపుల్ వేరుశనగ విత్తన కాయలు అందించినట్లు రికార్డుల్లో చూపించి పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి ఇప్పటికైనా పై అధికారులు స్పందించి శాంపుల్ వేరుశనగ విత్తన కాయలు రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

వాస్తవాలకు ప్రతిరూపం విశాలాంధ్ర

రాజంపేట పార్లమెంట్ టిడిపి అభ్యర్థి

విశాలాంధ్ర -రాజంపేట: నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ.. అవినీతిపై సమర శంఖం మోగిస్తూ, పేద ప్రజల పక్షాన నిలబడి అక్షర పోరాటం చేస్తున్న విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రిక 70 వసంతాలను పూర్తి చేసుకుని 71వ వసంతంలోకి అడుగుపెట్టి వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు,సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక ప్రయోజనాలు, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా..పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, వారి జీవన ప్రమాణ స్థాయి పెంపే ధ్యేయంగా.. సమ సమాజ స్థాపన కోసం గత ఏడు శతాబ్దాలుగా రాజీలేని పోరాటాలు చేస్తూ పేదల పక్ష పత్రికగా విరజల్లుతున్న విశాలాంధ్ర మరో వెయ్యేళ్ళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ అన్యాయం జరిగినా నేనున్నానంటూ ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగిస్తుందన్నారు. ప్రజల కోసం, ప్రజల పక్షాన, ప్రజలే నడుపుతున్న పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అన్నారు. రానున్న రోజుల్లో కూడా విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఏపీ మోడల్ స్కూల్లో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్లో 2023 బి24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 7,8,9, తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 28 తేదీలోగా ఏపీ మోడల్ స్కూల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు ఆధార్ కార్డు జిరాక్స్ తగు సర్టిఫికెట్లతో పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు పరీక్ష నిర్వహించి విద్యార్థులను మెరిట్ ద్వారా ప్రవేశం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

మాజీ సర్పంచ్ తల్లి భౌతిక కాయానికి నివాళులు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని కశిరెడ్డిగారి పల్లె పంచాయితీ సుగాలి బిడికి కి చెందిన మాజీ సర్పంచ్ సీతారాం నాయక్ తల్లి రాజేశ్వరి అనారోగ్యంతో గురువారం మృతి చెందిన విషయం తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి సీతారాం నాయక్ స్వగృహం వెళ్లి రాజేశ్వరి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏం రాజా నాయక్. బి వెంకటేష్ కుమార్ పాల్గొన్నారు.

25న తైక్వాండో ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా ఉన్న ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ ప్రాంగణంలో ఈ నెల 25న ఆదివారం ఉదయం 40 జూనియర్, 6వ క్యాడెట్ కొరిగి మరియు పూంసే అంతర్ జిల్లాల తైక్వాండో పోటీలకు సంబంధించి ఉమ్మడి కడప జిల్లాస్థాయి తైక్వాండో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ హస్తి రవిశంకర్ రాజు గురువారం పాత్రికేయులకు తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచి మొదటి స్థానాలలో నిలిచిన జూనియర్ క్రీడాకారులు జూలై 1, 2 తేదీలలో చిత్తూరులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో క్యాడెట్ క్రీడాకారులు జూలై 15, 16, 17 తేదీలలో విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందన్నారు ఉమ్మడి జిల్లాలో ఆసక్తి కలిగిన తైక్వాండో క్రీడాకారులు 25వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు రైల్వేకోడూరు లోని రైల్వేస్టేషన్ రోడ్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా ఉన్న ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ కు చేరుకోవాలని కోరారు.

మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశా లలో గురువారం నాడు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిఎస్‌పి వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, కొకైన్, హెరాయిన్, గుట్కా ,పొగాకు ,ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురికావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం, వంటి దుష్ప్రభావాలకు గురి అవుతారని వివరించారు .మత్తు పదార్థా లకు బానిసైన వారి కేంద్ర నాడీ మండల వ్యవస్థ అదుపుతప్పి అనారోగ్యానికి గురై ఆర్థికంగా, మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురై క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతారని వివరించారు.కావున యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికావేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్ ప్రమాదకరంగా మారుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి కుంగిపోయి ఆత్మహత్యలకు దారితీస్తుందని వివరించారు. మత్తుపదార్థాల వినియోగ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు వీటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలలోని కి తీసుకెళ్లి చైతన్యం కలిగించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సబ్ ఇన్స్పెక్టర్ యు .థామస్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా సే నో టు డ్రగ్స్ అంశంపై శనివారం నాడు పెయింటింగ్, డ్రాయింగ్ వంటి కళాత్మక పోటీలను లైన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి వారి సౌజన్యంతో నిర్వహిస్తామని, ఈ పోటీల యందు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ ,వివిధ విభాగాధిపతులు , అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సంబేపల్లె గ్రామ సమస్యలుపై చర్చించిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె గ్రామ సమస్యలపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చర్చించారు. గురువారం సంబేపల్లె లో మెడికల్ స్టోర్ అన్నారెడ్డి స్వగృహంలో స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలుతో కలసి శ్రీకాంత్ రెడ్డి చర్చించారు. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.రూ 1.20 కోట్ల నిధులుతో చేపట్టిన గుహేశ్వరి పశుపతి నాథ ఆలయం, రూ 1.18 కోట్ల నిధులుతో చేపట్టిన శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం నిర్మాణ పనుల స్థితిగతులపై ఆయన ఆరా తీశారు.సంబేపల్లె లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాలుపైన , మోడల్ స్కూల్ నిర్మాణాలపై శ్రీకాంత్ రెడ్డి చర్చించారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,వైఎస్ఆర్ సిపి నాయకులు వివి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర,మాజీ సర్పంచ్ దేవపట్ల వెంకట రమణా రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, నూకల సురేంద్ర ,డీలర్ సుధీర్ రాజు,నూకల రామలింగయ్య, విశ్రాంత సైనికుడు నరేష్, వార్డు సభ్యుడు మద్దె నరసింహులు నాయుడు, నాగముని రెడ్డి పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న జాక్ పాట్ ను రద్దు చేయాలి

ఏపీ రైతు సంఘం డిమాండు

విశాలాంధ్ర-మదనపల్లి: టమోటా మార్కెట్ యార్డులో రైతులను మోసం చేస్తున్న జాక్ పాట్ ను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు గురువారం ఏపీ రైతు సంఘం సీపీఐ నాయకులు మార్కెట్ కమిటీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టమోటా మార్కెట్ యార్డు లో కొంతమంది వ్యాపారులు మోసం చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ 10 శాతం కమీషన్ రద్దు చేసి 4 శాతం మాత్రమే తీసు కోవాలన్నారు . రైతులకు మౌలిక సదు పాయాలు కల్పిం చాలని కోరారు. మార్కెట్ లోపల ఉన్న క్యాంటీన్ ను ప్రారం భించాలని కోరారు. వర్షం పెడితే మార్కెట్ యార్డు అంతా బురదమయం అయి పోతుందని, పారిశుద్ధ్య అధ్వానంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ,రైతు సంఘం నాయకులు హరి పాల్గొన్నారు.

ఓటరు లిస్టును సవరించండి..

విశాలాంధ్ర-బి.కొత్తకోట: టౌన్ కన్వీనర్ బంగారు వెంకటరమణ ఆధ్వర్యంలో నగర పంచాయితీ లోని ఓటరు జాబితాలో తప్పులను, చిరు నామా మార్పులను సరిచేయాలని వార్డుల వారీగా ఓటరు జాబితా ను తిరిగి రూపొందించాలని బి.కొత్తకోట మండల తహశీల్దా రుకు వినతి పత్రం అందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు టిడిపి తరపున పూలమాల వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోల్ కోఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, క్లస్టర్ ఇంఛార్జి కనకంటి ప్రసాద్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ఎండీ మస్తాన్, యూనిట్ ఇంఛార్జి, మాజీ ఉప సర్పంచ్ సమీవుల్లా, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుకుమార్, కుడుము రంజిత్ కుమార్, దేవుడు నాగరాజు, బండి రమణ, గట్టు వెంకట నారాయణ, ఎస్సీ సెల్ సూరి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్కారు తోపు కంకర ఫ్యాక్టరీలో బ్లాస్టింగ్..

- ఒరిస్సా కార్మికునికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : సర్కార్ తోపు వద్ద ఉన్న కంకర ఫ్యాక్టరీలో గురువారం ఉదయం బ్లాస్టింగ్ జరిగి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఇందుకు సంబంధించి బాధితుడు ముది వేడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. అన్నమయ్య జిల్లా, తంబా లపల్లి నియోజకవర్గం, కురబల కోట మండలంలోని సర్కారుతోపు కంకర ఫ్యాక్టరీలో గురువారం ఉదయం ప్రమాద వసాతు బ్లాస్టింగ్ జరిగి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కార్మికుడు రమేష్(39) తీవ్రంగా గాయపడ్డాడు. గాయాలయిన బాదితున్ని సహచరులు మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్ల సలహో మేరకు రుయాకు తరలించారు. ముదివేడు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కునుకు తెచ్చిన అనర్థం..

- కారు చెట్టును ఢీకొని కడప వాసులకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : కునుకు తెచ్చిన అనర్థానికి కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొన్న సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం ఉదయం మదనపల్లి బెంగళూరు రోడ్డు లోని రెడీ ఫుడ్స్ ఫ్యాక్టరీ వద్ద జరిగిన ఘటనపై పోలీసులు బాధితుల కథనం ఇలా ఉంది. కడప పట్టణానికి చెందిన నారాయణ (57), ఆదినారాయణ (44), సునీల్ (17) ముగ్గురు కలిసి కారు డ్రైవర్ సందీప్ తో బెంగళూరులో సునీల్ ను కాలేజీలో చేర్చడానికి బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యంలోని మదనపల్లి బెంగళూరు రోడ్డు రెడీ ఫుడ్స్ ఫ్యాక్టరీ వద్ద కునుకు తెచ్చిన అనర్థానికి కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాదితులను 108 సిబ్బంది గణేష్, గోపీలు హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పీలేరును హరితాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం: సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరును హరితాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన విజయ వాడ నుంచి విశాలాంధ్ర తో చరవాణి ద్వారా మాట్లా డుతూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని కలసి పీలేరును హరితాంధ్రప్రదేశ్ గా మార్చేం దేందుకు మంచి,మంచి మొక్కలు కావాలని కోరామని తెలిపామన్నారు. స్పందించిన మంత్రి తోటల కోసం ఆమోదించారని తెలిపారు. పీలేరులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారని తెలిపారు. డిప్యూటీ సీఎం అమ్జద్ బాషా, ఏపీ మైనారిటీల కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్ మరియు ఇతర కార్పొరేషన్ల చైర్మన్లతో కలిసి విజయవాడ ఎయిర్‌పోర్ట్‌లో హజ్ యాత్రికులను పంపేందుకు పాల్గొనడం జరిగిందని తెలిపారు. విజయ వాడలో రాజ్యసభ ఎంపీ విజయ సాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యుల సమావేశంలో పాల్గొన్నామని సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు.

మోడల్ స్కూల్ అడ్మిషన్లకు నోటిఫికేషన్

విశాలాంధ్ర- రామాపురం : మండలం అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని ఆదర్శ పాఠశాలలో 7 మరియు 8 తరగతులలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.శ్యామలాదేవి తెలిపారు. దరఖాస్తులు 21వ తేదీ నుండి ఈ నెల 23వ తేదీ వరకు స్వీకరిస్తారని 24వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత, ప్రతిభ, రోస్టర్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు.

వృద్ధాశ్రమానికి విద్యుత్ ఉద్యోగులు ఆపన్న హస్తం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం విపిఆర్ ఖండ్రిక గ్రామపంచాయతీ పరిధిలోని దేశెట్టిపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో బంధాలగట్టు (కొత్తచెరువు) దగ్గర ఉన్న శ్రీ సాయి ఈశ్వరమ్మ వృద్ధాశ్రమానికి గురువారం కడప విద్యుత్తు ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్ఇ ఆపరేషన్ కడప ఎస్. రమణ నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, దుప్పట్లు అందజేసి మాన వత్వాన్ని చాటుకున్నారు. విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం అధ్యక్షులు ఇఇ కన్స్ట్రక్షన్ డి.నాగరాజు మాట్లాడుతూ మనిషిని పరిస్థితులు ఏ స్థాయికి చేరుస్తాయో ఎవరు ఊహించలేమన్నారు. చక్కని కుటుంబం దనం, బలం అన్నీ ఉన్నా కొందరు పరిస్థితుల ప్రభావంతో అనాధలుగా మారుతుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడు మనలను మనుషులుగా పుట్టించినందుకు సమాజంలో మంచి పనులు చేసి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. పుట్టుకతోనే ఎవరు అనాధలు కాదని పరిస్థితుల ప్రభావం వలన అనాధలుగా అవుతారని అలాంటి వారికి తమకు తోచిన సహాయ సహకారాలు అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. విద్యుత్తు ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఎంవి చలపతి, రాజంపేట ఇఇ చంద్రశేఖర్ రెడ్డి, ఏడీఇ భాస్కరరావు, డిప్యూటీ ఇఇ కన్స్ట్రక్షన్ ఎన్. భరణి కృష్ణ, కోడూరు విద్యుత్ శాఖ ఎఇ యోగానంద, శ్రీ సాయి ఈశ్వరమ్మ వృద్ధాశ్రమ నిర్వాహక అధ్యక్షురాలు గంగరాజు పుష్పలత, రిటైర్డ్ ప్రభుత్వ హెూమియోపతి వైద్యులు గంగరాజు విజయభాస్కర్ రాజు, స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం మొదలైన భూసేకరణ

- జెసి ఆదేశాలతో కదిలిన స్థానిక యంత్రాంగం

విశాలాంధ్ర-పీలేరు: సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పీలేరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థల సేకరణ అంశం ఎట్టకేలకు కదిలింది. ఆ అంశంపై దృష్టికి సాధించాలని పీలేరు తహసిల్దారు ధనుంజయులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఆదేశించడంతో స్థల సేకరణ అంశంలో కదలిక ప్రారంభమైంది. తహశీల్దారు ఆదేశాల మేరకు మండలంలోని వేపుల బైలు దొడ్డిపల్లె ముడుపుల వేముల గ్రామ సచివాలయాల సర్వేయర్లు వీఆర్వోలు పీలేరు -మదనపల్లె మార్గంలోని ఏపీఐఐసి లేఔట్ లో 30 ఎకరాలను గుర్తించేందుకు గురువారం ఉదయం పనులు ప్రారంభించారు. దీంతో గత కొన్నేళ్లుగా కేవలం ఎన్నికల హామీగా మిగిలిపోయిన పీలేరులోని ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు దాల్చే అవకాశం కనిపిస్తోంది. పీలేరు ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కులో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు చేస్తామని 2014 నుంచి అనేక మంది రాజకీయ నేతలు అనేక మార్లు హామీలు గుప్పించారు. అయితే అవేవీ కార్యరూపం దాల్చకపోవడంతో ఈ ప్రాంతంలోని నిరుద్యోగులు దానిపై ఆశలు వదులు కున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల విభజన తరువాత ఏర్పాటుచేసిన అన్నమయ్య జిల్లా వ్యవసాయ మండలి లో సభ్యుడు పీలేరు వాసి ప్రకృతి వ్యవసాయ నిపుణుడు అయిన బోధి షావలి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుపై పలుమార్లు సలహా మండలి అధ్యక్షుడు సుకుమార్ రెడ్డితో కలిసి జిల్లా ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. సలహా మండలి సమావేశాలను పలుమార్లు ఈ విషయాన్ని లేవనెత్తి పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాల్సిందిగా అధికారులను ఒప్పించారు. దీంతో ఏపీఐఐసీ లేఅవుట్ లో పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలమైన పరిశ్రమలో గుర్తించాల్సిందిగా గతంలో జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిష పీలేరు తహసీల్దారు రవిని ఆదేశించారు. అయితే ఆ భూములను ఇతర అవసరాల కోసం వినియోగించుకోవడంతో పరిశ్రమ అంశం మరుగున పడిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు జరిగిన సలహామడిలి సమావేశాల్లో సలహా మండేలా అధ్యక్షుడు కుమార్ రెడ్డి సభ్యుడు బోధి షావలి అప్పటి జేసి తమీం అన్సారియా కలెక్టర్ల పై ఒత్తిడి చేశారు. దీంతో కలెక్టర్ మరో మారు పరిశీలన ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర ఈ ఏడాది ఏప్రిల్ 12న పీలేరుకు వచ్చి భూ పరిశీలన పనులను వేగవంతం చేయాలని తాసిల్దారు రవిని కోరారు. అప్పటినుండి పెండింగులో ఉన్న ఈ అంశాన్ని ఈనెల 19న పీలేరు మండలం తలుపుల లోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసిన మామిడి ఇతర పండ్ల కలెక్షన్ సెంటర్లను జెసి ఫర్మాన్ అహ్మద్ పరిశీలించారు. ఆ సందర్భంలోనూ డిహెచ్ఓ రవిచంద్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోధి షావలి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ భూసేకరణ అంశాన్ని జెసి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆ పనుల సంగతి చూడాలని అక్కడే ఉన్న తహసిల్దారును ఆదేశించడం ఆయన తన కింద సిబ్బందికే ఆ పనులు పురమాయించడం జరిగింది. దాని కొనసాగింపుగా గురువారం ఉదయం నుంచి సొసైటీ కి అనుకూలమైన భూముల గుర్తింపు సర్వే పనులను సర్వేయర్లు వీఆర్వోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బోధి షావలి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు పరిధిలో దాదాపు 300 కోట్లతో మామిడి జామ దానిమ్మ బొప్పాయి తో పాటు మరికొన్ని పండ్ల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని అది పీలేరులో కార్యరూపం వెల్లడించారు. భూ సేకరణ పూర్తయిన వెంటనే వాటి పనులు ప్రారంభమవుతాయని ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు అయితే ఈ ప్రాంతంలోని పంటలకు మంచి ధరలు లభించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.